ప్రజాశ్రేయస్సు కోసం పనిచేస్తా

- బదిలీపై వెళ్తున్న సీపీ ఏవీ రంగనాథ్
- ప్రెస్‌క్లబ్‌లో ఆత్మీయ వీడ్కోలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 13 : ప్రజాశ్రేయస్సుకు న్యాయం, ధర్మం వైపు పనిచేస్తానని.. చిట్‌ఫండ్స్, భూమి సమస్య, నకిలీ విత్తనాలు ఇలా ఎన్నో అన్యాయాలు, అక్రమాలకు పది నెలల్లోనే అడ్డుకట్ట వేశానని బదిలీపై వెళ్తున్న పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవీ రంగనాథ్‌కు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. వరంగల్ ప్రజలు, మీడియాతో చాలా అనుబంధం పెరిగిందన్నారు. తనకు అంబేద్కర్ ఆలోచనలు, శ్రీశ్రీ రచనలు, సిరివెన్నెల రాసిన పాటలు ఎంతో ఉత్తేజాన్ని నింపుతుందన్నారు. పేదలు, బాధితులకు అండగా నిలువాలనే ఐడియాలజీ తాను పనిచేస్తానన్నారు. బలహీనంగా ఉన్నవాడిని బలవంతుడి నుంచి కాపాడాల్సిన బాధ్యత పోలీసులకు ఉంటుందన్నారు. వరంగల్‌లో పని చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి రాజకీయ నాయకులు చాలా సపోర్ట్ చేశారని, అధికారులు పనితీరు బాగుందన్నారు. అనంతరం సీపీకి ప్రెస్‌క్లబ్ బాధ్యులతో పాటు రిటైర్డ్ డిప్యూటీ డీఈవో బూర విద్యాసాగర్‌గౌడ్ మెమోంటో అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ దాసరి మురళీధర్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, ట్రెజరర్ బోళ్ల అమర్, జర్నలిస్ట్ సంఘాల నేతలు దాసరి కృష్ణారెడ్డి, బీఆర్ లెనిన్, గాడిపల్లి మధు, బొక్క దయాసాగర్, ఆర్వీ ప్రసాద్, హనుమకొండ ఏసీపీ కిరణ్, సుబేదారి ఏసీపీ కిరణ్ కుమార్, ఎస్సై సుమన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

వీడ్కోల సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్

కేడీసీ మైక్రోబయోలజీ అతిథి అధ్యాపకుల ప్రయోగానికి పేటెంట్

అధ్యాపకులు సుమన్, జ్యోతిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజారెడ్డి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 13: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైక్రోబయోలజీ విభాగానికి చెందిన అతిథి అధ్యాపకులు డాక్టర్ సాదు సుమన్ కల్యాణ్, పొట్ట జ్యోతి 'ఏ మెథడ్ ఫర్ ఇన్విట్రో జనరేషన్ ఆఫ్ రూట్ నోడుల్స్ ఫ్రమ్ గ్రౌండ్ నట్' అనే అంశంపై పేటెంట్(మేథో సంపత్తి హక్కు) సాధించారు. ఈ ఆవిష్కరణపై డాక్టర్ సుమన్ మాట్లాడుతూ సాధారణంగా సూక్ష్మజీవజాలం, రైజోబియం ఆధారంగా వేరుశనగలో వేర్లు ఉత్పన్నమవుతాయని, ఈ ప్రయోగంలో కృత్రిమ వాతావరణంలో బ్యాక్టీరియా, సూక్ష్మ కణజాలంతో సంబంధం లేకుండా వేరుశనగల వేర్లు సృష్టించవచ్చని నిరూపించినట్లు తెలిపారు. దీంతో ఈ ప్రయోగానికి పేటెంట్ సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుమన్, జ్యోతిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, అధ్యాపకులు అభినందించారు. కాగా, వీరికి ఇది రెండో పేటెంట్ కావడం విశేషం.

సుశీలను సన్మానిస్తున్న విజయ్

ఆశ వర్కర్‌కు సన్మానం

నయీంనగర్, అక్టోబర్ 13 : వడ్డేపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఆశ వర్కర్‌గా పని చేస్తున్న తాళ్లపల్లి సుశీలకు బెస్ట్ స్టేట్ ఆశ వర్కర్‌గా అవార్డు వచ్చిన సందర్భంగా ఆమెను జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి విజయ్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్క చెయకుండా ఆశ వర్కర్లు గొప్ప సేవలను అందించారని కొనియాడారు. కార్యక్రమంలో భాస్కర్, ప్రభాకర్, వీరస్వామి, పీటర్, పవన్, మానస, సుహాసిని, నిరీక్షణ, రత్నమాల, జ్యోతి, మేరి పాల్గొన్నారు.

నేడు స్వయం గౌరవ సద్ధర్మ బైక్ ర్యాలీ

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 13 : ఉర్సు రంగలీల మైదానం నుంచి శనివారం చేపట్టనున్న స్వయం గౌరవ సద్ధర్మ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్ కోరారు. శుక్రవారం బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ సంయుక్తంగా నిర్వహించే ఈ బైక్ ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఎస్ఐ రాష్ట్ర నాయకుడు కే సురేందర్, పాల రవికుమార్, జీ కిషన్, జే సుప్రవీణ్, పసునూరి సుమన్, బంద సుధాకర్, జే విక్రమ్, మార్త రాజేశ్, కృపాకర్ పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న మాల మహానాడు ప్రతినిధులు

విశ్వ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

కాజీపేట, అక్టోబర్ 13 : నవభారత నిర్మాత, విశ్వ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని జాతీయ మహానాడు ఉపాధ్యక్షుడు, బాబురావు, మాజీ సీపీ కేఆర్ నాగరాజు అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పలువురు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సమాజాన్ని నమూలంగా మార్చడానికి అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. అమెరికాలోని మేరీ ల్యాండ్ ప్రాంతంలో స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 19 అడుగుల కాంస్య విగ్రహాన్ని 13 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు గ్రేటర్ అధ్యక్షుడు అంకేశ్వరపు రామచంద్ర, ఎస్సీ, ఎస్టీ డీజిల్ బ్రాంచ్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఓబీసీ దక్షణ మధ్య రైల్వే జోనల్ ప్రెసిడెంట్ అనుముల సంతోష్ కుమార్, రైల్వే ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ డివిజన్ ప్రెసిడెంట్ బీ వీరన్న, పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల వార్షిక నివేదిక విడుదల

నివేదికను విడుదల చేస్తున్న కేయూ వీసీ రమేశ్, ప్రిన్సిపాల్ అయిలయ్య, అధ్యాపకులు

హనుమకొండ, అక్టోబర్ 13 : సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 2022-23 విద్యా సంవత్సరంలో కళాశాల పౌర సంబంధాల విభాగం వివిధ పత్రికలు, మీడియా రంగాల్లో వస్తున్న వార్తలు, కథనాలతో తయారు చేసిన వార్షిక నివేదికను కేయూ వీసీ తాటికొండ రమేశ్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరం కళాశాలకు సంబంధించిన వార్తలు కథనాలు, వ్యాసాలను కళాశాల పౌర సంబంధాల ఆధ్వర్యంలో గ్రంథ రూపం చేయడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య మాట్లాడుతూ కళాశాలకు సంబంధించిన ప్రతి వార్త, వ్యాసాన్ని భద్రపరచడానికి పౌర సంబంధాల విభాగం ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హన్మంతు, సహాయక రిజిస్ట్రార్ సరళాదేవి, పీఆర్‌వో డాక్టర్ ఆదిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

సమావేశంలో నివేదిక సమర్పిస్తున్న అధికారులు

ధర్మసాగర్, అక్టోబర్ 13 : ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయం చేస్తూ పనిచేయాలని జడ్పీటీసీ డాక్టర్ పిట్టల శ్రీలత సూచించారు. శుక్రవారం వైస్ ఎంపీపీ బండారి రవీందర్ అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు నెలల్లో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల నివేదికను పలువురు అధికారులు వెల్లడించారు. అనంతరం జడ్పీటీసీ శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల అమలులో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. సర్వసభ్య సమావేశానికి కొద్ది మంది అధికారులు మాత్రమే వస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రగతిలో ఉన్న పనులు సకాలంలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో జవహర్‌రెడ్డి, ఎంపీవో కరుణాకర్ రెడ్డి, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితోనే మహిళల ఆర్థికాభివృద్ధి

మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

కాజీపేట, అక్టోబర్ 13 : సమాజంలో మహిళలు స్వయం ఉపాధితోనే ఆర్థికాభివృద్ధి సాధిస్తారని ఆల్ఫా ఒమేగా హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ చైర్మన్ బిషప్ జాన్ మార్కండేయ అన్నారు. కాజీపేట 47వ డివిజన్‌లోని అల్ఫా ఒమేగా చర్చిలో హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు ఆధ్వర్యంలో కుట్టు మిషన్‌లో శిక్షణ పొందిన మహిళలకు శుక్రవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జాన్ మార్కండేయ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పుడే ఆ కుటుంబం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. మొదటి బ్యాచ్‌లో 22 మంది మహిళలు శిక్షణ పొందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రోజ్‌మేరి, నిఖిల్‌జాన్, డా. పరికి సుధాకర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు భాను, షరీఫ్, ఉన్నీసా, రోషిణి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

న్యూశాయంపేట, అక్టోబర్ 13 : కోగిలివాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి పీఆర్‌టీయూ రాష్ట్ర సంక్షేమ నిధి నుంచి రూ.లక్ష చెక్కును సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అందజేశారు. శుక్రవారం హనుమకొండలోని తారా గార్డెన్‌లో సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం అందరూ సమష్టిగా పాటుపడాలన్నారు. కార్యక్రమంలో బాధ్యులు ఇన్నారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు.

గ్రామానికి స్వర్గ రథం అందజేస్తున్న తౌటం సాంబమూర్తి

భార్య జ్ఞాపకార్థం స్వర్గరథం అందజేత

కమలాపూర్, అక్టోబర్ 13 : మండల కేంద్రానికి చెందిన బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ తౌటం సాంబమూర్తి తన భార్య భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం గ్రామపంచాయతీకి శుక్రవారం స్వర్గరథాన్ని ఉచితంగా అందజేశారు. రూ.6లక్షల విలువైన ఆ స్వర్గరథాన్ని సర్పంచ్ కట్కూరి విజయకు గ్రామస్తుల సమక్షంలో అప్పగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వగ్రామంపై మమకారంతో స్వర్గరథం అందజేసిన సాంబమూర్తిని అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, పద్మశాలీ సంఘం నాయకులు బొప్ప శివశంకర్, బైరి దశరథం, పులికంటి రాజేందర్, తౌటం రవీందర్, మెండు రమేశ్, ఈటల సమ్మయ్య, మిట్టపల్లి ప్రభాకర్, గాజుల సతీశ్, వెల్ది కుమార్, కనుకుంట్ల శ్రీనివాస్, దేశిని అయిలయ్య, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

డీసీఎల్ రమేశ్‌బాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అశోక్‌కుమార్, కృష్ణమూర్తి తదితరులు

డీసీఎల్ రమేశ్‌బాబును కలిసిన ఎస్సీఎల్పీ పీడీ

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 13 : హనుమకొండ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రమేశ్‌బాబును జాతీయ బాల కార్మిక నిర్మూలన సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, జిల్లా బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ తాటికొండ కృష్ణ మూర్తి శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు.